తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రాంత జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
2 నవంబర్ 2026
పేజీలు - 12

ఆధ్యాత్మిక వైభవంలో అపశృతులు..

నిర్వహణలో వైఫల్యాలు..

భక్తుల రద్దీకి తగ్గట్టుగా లేని ఏర్పాట్లు..

- ఇరుకైన ప్రదేశంలో భోజనాలు.. ప్లేట్ల కోసం తోపులాటలు..
- ప్రసాదాల పంపిణీలో గందరగోళం.. ఎగబడిన భక్తులు..
- కూలిన ఆర్చి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం..
- భక్తిశ్రద్ధల నడుమ కార్యక్రమాలు.. ఏర్పాట్లపై అసంతృప్తి..





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఆదివారం ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరిసినా.. నిర్వహణలో చోటుచేసుకున్న లోపాలు భక్తులకు ఇబ్బందులు కలిగించాయి. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇలాకాలో అత్యంత వైభవంగా ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి దివ్య సాన్నిధ్యంలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక హోమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వయంగా స్వామివారు ఆలయాన్ని సందర్శించి హోమాది కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అనుగ్రహం అందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

అయితే, భక్తుల తాకిడి భారీగా ఉంటుందని తెలిసినా అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడంలో నిర్వాహకులు విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా భోజనాల ఏర్పాట్లు ఇరుకైన ప్రదేశంలో చేయడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. భోజనాల సమయంలో ప్లేట్ల కోసం భక్తులు ఒకేసారి ఎగబడటంతో తోపులాటలు చోటుచేసుకున్నాయి. క్రమబద్ధమైన క్యూలైన్లు, తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో భోజనాలు చేసేందుకు భక్తులు అవస్థలు పడాల్సి వచ్చింది. ఇక ప్రసాదాల పంపిణీలోనూ సరైన నిర్వహణ కనిపించలేదని భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదాలు తీసుకునేందుకు భక్తులు ఒక్కసారిగా ముందుకు రావడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. క్రమపద్ధతిలో పంపిణీ చేయాల్సిన చోట సరైన నియంత్రణ లేకపోవడంతో భక్తులు ఎగబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన ఆర్చి కిందపడటంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఒకవైపు స్వామివారి ఆధ్యాత్మిక ప్రవచనాలు, హోమ కార్యక్రమాలతో ధన్వాడలో భక్తి పారవశ్యం నెలకొంటే.. మరోవైపు కనీస నిర్వహణ, పర్యవేక్షణ లోపాలు భక్తులకు అసౌకర్యాన్ని మిగిల్చాయి. ఇలాంటి భారీ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించే సమయంలో భక్తుల రద్దీని ముందుగానే అంచనా వేసి భోజనాలు, ప్రసాదాల పంపిణీ, రాకపోకలు, భద్రత తదితర అంశాలపై పక్కా ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల వైభవం ఎంత ముఖ్యమో.. వాటికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడటం కూడా అంతే ముఖ్యమనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.



ధన్వాడలో ఆధ్యాత్మిక వైభవం

- దత్తాత్రేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక హోమం
- గణపతి సచ్చిదానంద స్వామివారి దివ్య అనుగ్రహం
- మేడిచెట్టుకు విశిష్ట ఆధ్యాత్మిక ప్రాశస్త్యం
- దత్తాత్రేయుడు సమస్త గురు పరంపరకు ఆదిగురువు
- ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు..



మెయిన్ 7లో

ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు
- జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం



ములుగు ప్రతినిధి, నవంబర్ 01(జనంసాక్షి) : ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ములుగు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి నిర్వహించాలని ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఎల్‌నినో కాదిది.. కాంగ్రెస్ తెచ్చిన కృత్రిమ కరువు

- రైతు గర్జన సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు
- గులాబీమయమైన ఆదిలాబాద్



మావల, నవంబర్ 02 (జనంసాక్షి) : రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఇది ఎల్‌నినో తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి రైతులపై రుద్దిన కృత్రిమ కరువని వ్యాఖ్యానించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఆదిలాబాద్‌లోని డైట్ కళాశాల మైదానంలో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు గర్జన బహిరంగ సభలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉత్తర తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోతున్నాయని, సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాను కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించి, ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నీటి పారుదల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. జూన్ నుంచే రాష్ట్రంలో కరువు పరిస్థితులు రాబోతున్నాయని బీఆర్ఎస్ హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి వద్ద లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వెళుతున్న విషయాన్ని ప్రస్తావించినా పంపులు ఆన్ చేయలేదని ఆరోపించారు. తమపై రాజకీయ కక్షతోనే పంపులు ప్రారంభించకుండా గోదావరి జలాలను వృథాగా దిగువకు వదిలేశారని, సుమారు 750 టీఎంసీల నీరు సముద్రం వైపు వెళ్లిపోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే రాష్ట్రంలో కరువు పరిస్థితులకు కారణమని విమర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టుకు సుమారు 700 కిలోమీటర్ల మిగతా 8లో..

2023 బ్యాచ్ జూనియర్ లెక్చరర్స్
ప్రొబేషన్ పీరియడ్ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల రాష్ట్ర అధ్యక్షులు నారాయణ



ఆత్మకూరు నవంబర్ 1 జనం సాక్షి) తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 2023 బ్యాచ్ లెక్చరర్స్ యొక్క ప్రొబేషన్ డిక్లరేషన్ వెంటనే ప్రకటించాలని ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నారాయణ గుంటి రవి అన్నారు. 2023లో గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్నటువంటి అధ్యాపకులందరని టిఆర్ఎస్ ప్రభుత్వం తమ పార్టీ మేనిఫెస్టోలో కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి రెగ్యులరైజ్ చేయడం జరిగింది. రెగ్యులరైజేషన్ చేసి దాదాపుగా 4 సంవత్సరాలు కావస్తున్నా కూడా ఇప్పటివరకు వారికి రావలసినటువంటి బెనిఫిట్స్ ఏవి కూడా వారికి రావడం లేదు. ఈ సమస్యలపై ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని ఇంటర్ విద్య కార్యదర్శినీ పలుమార్లు కలిసినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడం శోచనీయమని వారి సందర్భంగా వాపోయారు. ఇంతవరకు రెండవ మూడవ ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం విద్యాశాఖ మంత్రివర్యులు ఈ అంశంపై పున పరిశీలన చేసి తగు న్యాయం చేయాలని అన్నారు. 2023 లో రెగ్యులర్ అయినటువంటి అధ్యాపకులలో చాలామంది గుండెపోటుతో ఇతరత్రా వ్యాధులతో చనిపోయిన అధ్యాపకుల కుటుంబాలకు ఎలాంటి భరోసా గాని , ఆర్థిక లాభాలు కానీ కారుణ్య నియామకాలుగాని వారి కుటుంబాలకు అందని ద్రాక్షగా మిగిలిపోవడం దురదృష్టకరం అని అన్నారు. బోధన పద్ధతుల విషయంలోకి రాగానే సీసీఏ రూల్స్ ప్రకారమని చెప్పి వెట్టి చాకిరి చేపించుకునే ఇంటర్ విద్యాధికారులు మరి అదే సిసిఏ రూల్స్ పాటించి వారికి రావలసిన అన్ని హక్కులను ఎందుకు అమలు చేయడం లేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యాపకుల విద్యా అర్హతల పట్ల వస్తున్న ఆరోపణలను నిజనిర్ధారణ చేయకుండా మొత్తం ఇంటర్మీడియట్ వ్యవస్థని రోడ్డున పడేయాలని చూస్తే , తర్వాత జరుగు పరిణామాల అన్నింటికి అధికారులు బాధ్యులు కావలసి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి వర్యులు అధ్యాపకుల సమస్యల పట్ల వెంటనే పరిష్కార మార్గం చూపించని ఎడల ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆధ్యాపకుల సంఘం తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కరుణాకర్, జనార్ధన్, వినోద్, విష్ణు ప్రసాద్, ఫైనాన్స్ సెక్రటరీ డి. ప్రవీణ్ కుమార్, రవీందర్ ఒకేషనల్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్, వాల్య నాయక్ తిరుపతి రావు, కృష్ణకర్ రవి తదితరులు పాల్గొన్నారు.

రామప్పలో సండే సందడి

కర్ణాటక నుంచి 30 మంది సీనియర్ సిటిజన్ల సందర్శన

కాకతీయ శిల్పకళకు ఫిదా



వెంకటాపూర్ (రామప్ప), నవంబర్ 01(జనం సాక్షి):- వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పర్యాటకులతో కళకళలాడింది. ఆదివారం సెలవు దినం కావడంతో జిల్లా నలుమూలల నుంచి కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు భారీగా తరలివచ్చారు.అందులో ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన 30 మంది సీనియర్ సిటిజన్ల బృందం సైతం రామప్ప దేవాలయాన్ని సందర్శించింది.ఈ సందర్భంగా భక్తులు, పర్యాటకులు రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేయటం తోపాటు ఆలయంలోని రాతి శిల్పాలు, నాట్య మండపం, తేలియాడే ఇటుకలు, సన్నని స్తంభాలపై చెక్కిన అద్భుతమైన శిల్పాలను చూసి వారు మంత్రముగ్ధులయ్యారు. అనంతరం రామప్ప చెరువు వద్దకి చేరుకొని చెరువులో బోటుషికారు చేస్తూ ప్రకృతి అందాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.

కొత్తగూడెం సభను జయప్రదం చేయండి

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ



గంగారం: నవంబర్ 1 (జనం సాక్షి) నవంబర్1 నుండి 9 వరకు జరిగే అమరవీరుల సంస్మరణ సభలలో భాగంగా నవంబర్ 7న కొత్తగూడెంలో జరిగే కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ పుల్లన్న పిలుపునిచ్చారు.ఈ మేరకు గంగారం మండల కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రూపు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దోపిడీ, పీడన, అసమానతలు లేని నూతన సమాజం కోసం భారత విప్లవోద్యమంలో అమరత్వం పొందిన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ, నవంబర్ 1 నుండి 9 వరకు జరిగే అమరవీరుల సంస్మరణ సభలను గ్రామగ్రామాన విస్తృతంగా జరపాలని కోరారు. నవంబర్ 7న కొత్తగూడెంలో జరిగే కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభ.

హనుమకొండలో మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం

మహిళల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత అదనపు డీసీపీ బాలస్వామి





హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (జనం సాక్షి) : మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషి చేయాలని అదనపు డీసీపీ (క్రైమ్స్) బాలస్వామి అన్నారు.. హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్‌తో పాటు, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను, అదనపు డీసీపీ బాలస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా, అదనపు డీసీపీ మాట్లాడుతూ, గృహహింస, వేధింపులు, కుటుంబ సమస్యలతో బాధపడుతున్న మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. బాధితులకు అవసరమైన రక్షణ, కౌన్సిలింగ్, వైద్య, న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.క్రైమ్ ఏసీపీ సదయ్య మాట్లాడుతూ, మహిళా పోలీస్ స్టేషన్, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా మహిళలకు సత్వర సహాయం అందిస్తామని తెలిపారు.సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా నిర్వహిస్తున్న మహిళా సహాయక కేంద్రం ద్వారా ఇప్పటివరకు సుమారు 28 వేల మంది మహిళలకు వారి సమస్యల పరిష్కారానికి సేవలందించినట్లు తెలిపారు. అవసరమైన వారికి కౌన్సిలింగ్‌తో పాటు వైద్య, న్యాయ సహాయం, తాత్కాలిక ఆశ్రయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ పులి రమేష్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత



పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు అధికారులు, సిబ్బందికి శనివారం భీమారంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డుల నుంచి ఉన్నతాధికారుల వరకు సుమారు 360 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, కుటుంబ బాధ్యతలతో పాటు పోలీస్ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మహిళా సిబ్బంది శాఖకు మంచి పేరు తీసుకువస్తున్నారని ప్రశంసించారు. మహిళా పోలీసుల ఐక్యతను బలోపేతం చేయడం, వారి ఆరోగ్యం, సంక్షేమంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు.గైనకాలజిస్ట్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య, కుటుంబ, వృత్తిపరమైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు న్యూట్రిషనిస్ట్ శ్రీలత సమతుల్య పౌష్టికాహారం తీసుకోవడం, వ్యక్తిగత ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని తెలిపారు సైకాలజిస్ట్ ప్రొఫెసర్ రాధా మాట్లాడుతూ, కుటుంబ, వృత్తిపరమైన ఒత్తిళ్లను అధిగమించేందుకు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. భావోద్వేగ నియంత్రణ, సానుకూల దృక్పథం, తగిన విశ్రాంతి, కుటుంబ సభ్యులు, సహచరుల సహకారం ద్వారా మానసిక ప్రశాంతత సాధ్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా ఇన్‌స్పెక్టర్లు సువర్ణ, సుజాత, ఎస్సైలు కిరణ్మయి, శ్రావణి, లలిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీఓ రాజు

వెంకటాపూర్ (రామప్ప), నవంబర్ 01(జనం సాక్షి):- ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం (నేడు) వెంకటాపూర్ మండలం కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ రాజు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం జరగనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రతి సోమవారం క్రమం తప్పకుండా ఈ ప్రజావాణి నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్, ఎంఈఓ, వైద్యాధికారి, వ్యవసాయ, పంచాయతీ, విద్యుత్ తదితర అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించనున్నారని ఆయన తెలిపారు . భూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ, వ్యవసాయ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ వినతులను ఈ ప్రజావాణి లో అందజేయవచ్చని ఆయన పేర్కొన్నారు.స్వీకరించిన దరఖాస్తులను వెంటనే సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. కావున మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అమరవీరుల స్మారక బహిరంగ సభను జయప్రదం చేయండి



నల్లబెల్లి, నవంబర్ 01 (జనంసాక్షి): నవంబర్ 12న మేడపల్లి గ్రామంలో నిర్వహించనున్న విప్లవ అమరవీరుల స్మారక బహిరంగ సభను ప్రజలు, కార్మికులు, విప్లవాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నారక్కపేట గ్రామంలో పార్టీ నాయకులు సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. నవంబర్ 1 నుంచి 9 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే అమరవీరుల సంస్మరణ సభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రజా పోరాటాల్లో అమరులైన విప్లవ యోధులకు నివాళులర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాలను విమర్శిస్తూ, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. అలాగే విప్లవ యోధుడు కామ్రేడ్ పోట్ల రామనరసయ్య 50వ వర్ధంతి సభను డిసెంబర్ 18న వరంగల్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గొర్రె ప్రదీప్, గుర్రం అజయ్, మెరుగు మల్లయ్య, రాజు, కుమారస్వామి, కనకయ్య, పెసర సురేష్, మాచర్ల జనార్ధన్, మహేష్, దార శంకర్, రాజేందర్‌తో పటు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ
నివాళులర్పించిన మాజీ ఎంపీపీ జక్క అశోక్



చెన్నారావుపేట, నవంబర్ 1(జనం సాక్షి): మృతురాలి కుటుంబాన్ని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ ఎన్నికల మండల కన్వీనర్ జక్క అశోక్ పరామర్శించారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు జరుపుల బుల్లి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న అయన తన మిత్రుడు మృతురాలి కుమారుడు జరుపుల స్వామి, విజయ్‌ల నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెరుగు బాబు, వార్డు సభ్యులు అంబాల బిక్షపతి, రఘుపతి, కొర్ర మోహన్, కొర్ర శ్రీను, గంధం బాలరాజు, కొర్ర మోహన్, అంబాల ప్రవీణ్, జరుపుల సక్రు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఓటు చోరీ నుండి దేశాన్ని కాపాడుకుందాం - చలో ఢిల్లీ



పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు, వారి నాయకత్వంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చలో ఢిల్లీకి బయలుదేరడం జరిగింది. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఓటు చోరీ రాజ్యాంగాన్ని కాలరాయడం, ప్రజాస్వామ్యబద్ధమైన ఓటు హక్కును హరించే ప్రమాదకర చర్యలకు వ్యతిరేకంగా నిర్వహించిన మహా సభలో పాల్గొనేందుకు ఈ బృందం వెళ్లింది. నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, భారతదేశాన్ని, భారత రాజ్యాంగాన్ని, దేశ ప్రజల హక్కులను కాపాడే బాధ్యతతో రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా పరకాల కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒంటేరు శ్రావణ్ కుమార్,పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ పాడి కల్పన దేవితో,నడికూడా, సంగెం, దామెరా,ఆత్మకూరు,మండల అధ్యక్షులు, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా స్టాల్ ఏర్పాటు



నల్లబెల్లి, నవంబర్ 01 (జనంసాక్షి): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిల కోసం ఆదివారం ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....ప్రతి నెల రెండో శని, ఆదివారాల్లో విద్యార్థినులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, వ్యక్తిగత వినియోగ వస్తువులు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. విద్యార్థినులు తమకు అవసరమైన వస్తువులను సులభంగా, అందుబాటు ధరల్లో కొనుగోలు చేసుకునేందుకు ఇటువంటి స్టాళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో స్వావలంబనతో పాటు మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలు తయారు చేస్తున్న, విక్రయిస్తున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు విద్యార్థినులకు అవసరమైన వస్తువులను హాస్టల్ వద్దనే అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు జంగిలి మమత, కోశాధికారి ముత్యాల మౌనిక, భారతమాత గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులు, తిరునగరి సుమాంజలి, మార్త వసంత, ఉపాధ్యక్షురాలు కొండ కరుణ, హాస్టల్ ప్రిన్సిపాల్ సునీత, ఏపీఎం సుధాకర్, సీసీలు కొయ్యల యాకుబ్, కొలువల సాంబయ్య, వీఓఏలు పరుపాటి అరుణ, కొలగాని రవీందర్, మహిళా సంఘాల ప్రతినిధులు, హాస్టల్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు



మొగుళ్ళపల్లి నవంబర్ 01జనం సాక్షి మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, ఒడిసిఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామి నాయక్, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మరియు మొగుళ్ళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర పార్టీ కార్యాలయం ప్రారభించి, ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం వేదిక కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మొగుళ్ళపల్లి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దేవునూరి నరేష్ గారి ఆధ్వర్యంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు దేవునూరి తిరుపతి, కుమారస్వామి, వెంగళ పవన్, దేవేందర్, వంశీ, చెక్క అభినయ్, చెక్క రాము, గుడిమల్ల గంగాధర్, దండు రాకేష్, దేవునూరి హరీష్, నీరటి రాకేష్, వనం సాగర్, చెక్క రాంచరణ్, సాంబరాజ్ యాదవ్, చాట్ల అజయ్, ఏ హరీష్,పుట్ట వెంకటేష్, దేవునూరి ప్రశాంత్ మరియు ములకలపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యూత్ అధ్యక్షుడు అజయ్ కుమార్,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సంపత్,సంతు, రమేష్, రాజు కుమార్, రాహుల్ తదితరులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం - ఊడుగుల లింగన్న

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి



తొర్రూరు, నవంబర్ 1 (జనం సాక్షి):నవంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు భారత విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల సంస్మరణ సభలను గ్రామగ్రామాన నిర్వహించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సంస్మరణ సభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ, భూమి, భుక్తి, విముక్తి కోసం భూస్వామ్య, పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు భారత విప్లవోద్యమ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. నేటికీ దేశంలో భూమి సమస్య, నిరుద్యోగం, పేదరికం, శ్రమదోపిడీ, సామాజిక అసమానతలు కొనసాగుతుండటం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.అమరవీరుల త్యాగాలను కేవలం సంస్మరణ సభలు, నినాదాలకే పరిమితం చేయకుండా, వారు ఆశించిన దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజలను చైతన్యపరిచి, రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేద ప్రజలను ఐక్యం చేసి ప్రజా పోరాటాలను బలోపేతం చేయాలని అన్నారు. విప్లవోద్యమం ప్రజల జీవిత సమస్యలతో మమేకమైనప్పుడే ఆశయాలకు నిజమైన అర్థం ఉంటుందని పేర్కొన్నారు. నవంబర్ 1 నుంచి 9 వరకు గ్రామగ్రామాన సంస్మరణ సభలు నిర్వహించి అమరవీరుల పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే వారికి మనం అర్పించే నిజమైన విప్లవ నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న, నెల్లికుదురు సబ్ డివిజన్ కార్యదర్శి నక్క యాకన్న, డివిజన్ నాయకులు డొనిక రాములు, రమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత:ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు మందుల ప్రవీణ్ మాదిగ



గూడూరు,నవంబర్01(జనంసాక్షి): ఇటీవల గూడూరు మండలం అయోధ్యపురం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన బషీకాల వెంకన్న తల్లి బషీకాల ఎల్లమ్మ మృతి చెందగా ఆదివారం ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షులు మందుల ప్రవీణ్ మాదిగ స్థానిక నాయకులతో కలసి వారి కుటుంబాన్ని పరామర్శించి,వారి కుటుంబానికి ఎంఆర్పిఎస్ అండగా ఉంటుందని భరోసాను కల్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.2500 ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈసందర్భంగా ప్రవీణ్ మాదిగ మాట్లాడుతూ మండలంలో ఎంఆర్పిఎస్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎవరు అధైర్య పడవద్దని,అండగా నేనున్నాని భరోసాను కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు జన్ను శ్రీను మాదిగ,మెరుగు యాకయ్య,బాషికాల విజయ్ కాంత్ మాదిగ,బాషికాల రాజు మాదిగ,బాషికాల స్వామి మాదిగ,బాషికాల భరత్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ వేదికగా ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిరసన



ఖానాపూర్ నవంబర్ 01 (జనం సాక్షి) దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమే ధ్యేయంగా, ఓటు చోరీ కుట్రలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు చేపట్టిన మహా నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా నాయకులు, కార్యకర్తలు విశేషంగా హాజరై తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత కీలకమైన ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ జరుగుతున్న ఓటు చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుతో దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు మిన్నంటాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించే వరకు కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. ఢిల్లీ ధర్నా ప్రాంగణంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల నినాదాలు, ప్రజాస్వామ్య పరిరక్షణకు చేపట్టిన ప్రతిజ్ఞ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జేపీకి గుడ్‌బై.. బీఆర్ఎస్‌లోకి వార్డు మెంబర్

కేటీఆర్ పర్యటన వేళ మారుతున్న రాజకీయ సమీకరణాలు

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గుండాల్వార్ ఎల్లయ్య లక్ష్మి



గుడిహత్నూర్: నవంబర్ 1 (జనం సాక్షి) అదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీకి చెందిన గుడిహత్నూర్ నాలుగో వార్డు సభ్యురాలు గుండాల్వార్ ఎల్లయ్య లక్ష్మి బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో గుడిహత్నూర్ మండలంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఈ క్రమంలో బీజేపీకి చెందిన ప్రజాప్రతినిధి బీఆర్ఎస్‌లో చేరడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చేరికతో మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. రానున్న రోజుల్లో మరిన్ని రాజకీయ పరిణామాలు చోటుచేసుకునే అవకాశముందని స్థానికంగా చర్చించుకుంటున్నారు.

20 ఏళ్లుగా సేవలందిస్తున్నా.. వేతనాల పెంపేది?



నిర్మల్ బ్యూరో, నవంబర్ 01,(జనంసాక్షి) ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మె 20వ రోజుకు చేరిన సందర్భంగా ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. చేతులపై మెహందీతో తమ డిమాండ్లు రాసుకుని ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. గత 20 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామని, ఇంతవరకు తమ వేతనాల్లో ఎలాంటి పెరుగుదల లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం తమ సేవలను గుర్తించి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, వార్షిక ఇంక్రిమెంట్లు, లాయల్టీ బోనస్, ఆరోగ్య కార్డులు కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

మంచిర్యాల జిల్లాలో ప్రతిరోజూ మెడికల్ క్యాంపులు

యాక్షన్ ప్లాన్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశం



తాండూర్, నవంబర్ 01(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్‌వైజర్లకు ఉన్నతాధికారులు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రతి సబ్-సెంటర్ పరిధిలో ప్రతిరోజు ఒక గ్రామ పంచాయతీ, గ్రామం లేదా వార్డు పరిధిలో తప్పనిసరిగా మెడికల్ క్యాంపు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా, నవంబర్ నెలలో నిర్వహించాల్సిన వైద్య శిబిరాలకు సంబంధించిన సమగ్ర యాక్షన్ ప్లాన్‌ను (కార్యాచరణ ప్రణాళిక) ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆయాల పరిధిలోని అన్ని సబ్-సెంటర్ల నివేదికలను క్రోడీకరించి, అక్టోబర్ 30, 2026 లోపు సంబంధిత అధికారులకు సబ్మిట్ చేయాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని, ఇందులో ఎలాంటి అలసత్వం వహించరాదని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కుమురం భీం ఆశయాలే మా లక్ష్యం

ఆదివాసి భవన్లో 86వ భీం వర్ధంతి

భీంకు నివాళులర్పించిన ఆదివాసి నాయకులు





కేరమేరి, నవంబర్ 1 (జనంసాక్షి) ఆదివాసీల ఆరాధ్యదైవం, ఆదివాసీ హక్కులకై జల్, జంగల్, జమీన్ కోసం పోరాడి అమరుడైన కుమురం భీం ఆశయ సాధనకు కృషి చేద్దామని ఆదివాసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్లో కుమురం భీం 86వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆదివాసీ సంప్రదాయ ప్రకారం జెండాకు ప్రత్యేక పూజలు చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు పెందోర్ ఆనందరావు, కుమురం భీంరావు, కుడ్మేత కొద్దు, ఆత్రం లక్ష్మణ్, తుమ్రం లచ్చు, ఆత్రం ధర్ము, సిడం గంగు, ఆదివాసీ సంఘాల నాయకులు పెందోర్ మోతిరాం, సెడ్మాకి తుకారాం, కోవ విజయ్, దందు, నాణేశ్వర్, మడావి రఘునాథ్, సిడం జగన్నాథ్, కుడ్మేత సోము, రాయ్ సిడం జంగు, పెందోర్ శ్రీనివాస్, ఆత్రం రాము, జాలిం, సురేష్, సిడం భీంరావు, సిడం ధర్ము, కనక ప్రభాకర్, పూసం భీంరావు, సాగర్ తదితరులు ఉన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలి

మున్సిపల్ కౌన్సిలర్ పొన్న రాజేష్

బిఆర్ఎస్ పార్టీకే గ్రాడ్యుయేట్స్ మద్దతు



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 01(జనం సాక్షి) : స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు లోని 8 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ పొన్న రాజేష్ సమక్షంలో ఇంటింటికీ,తిరిగి ఎమ్మెల్సీ ఎన్నికల గ్రాడ్యుయేట్స్ ను ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరడం జరిగింది. సంబంధిత సర్టిఫికెట్లు ఇస్తే తామే స్వయంగా ఆన్లైన్ చేయిస్తామని, చాలామందివి చేయించామని పొన్న రాజేష్ తెలిపారు. ఇంటింటి కి తిరిగి గ్రాడ్యుయేట్స్ ను అడగగా ,గ్రాడ్యుయేట్స్ బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారని తెలిపారు.దాదాపు15 మంది నుండి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొని ఐడి నెంబరు ఇవ్వడం జరిగిందని, మరో 10 మంది దరఖాస్తు కోసం ప్రూఫ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి మొదటి ప్రాధాన్యత ఓట్లు అత్యధికంగా పడేలా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్త లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాగల్ నుండి అత్యధిక మెజార్టీ తీసుకురావడమే లక్ష్యం గా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 8 వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేష్, బిఆర్ఎస్ నాయకులు అన్నెపు అనిల్ , చిక్కుడు సునీల్, మహమ్మద్ సాదిక్, రంగు రాకేష్ , ఆకుల విజయ్, షేక్ ఇమ్రాన్, పొన్న బోయిన శివ, వడ్లకొండ రాంబాబు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటాత్మకూర్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



నడి కూడ నవంబర్ 1 (జనం సాక్షి) :పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామం లో పట్టభద్రుల ఓటర్ నమోదు క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్హులైన పట్టభద్రుల నుండి క్లస్టర్ ఇంచార్జీ గుడికందుల శివ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కొరకై దరఖాస్తులు స్వీకరించి ఓటు నమోదు చేయడం జరిగింది ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జీ గుడికందుల శివ మాట్లాడుతూ గ్రామంలో నవంబర్ 2023 లోపు డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి అని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు

ఢిల్లీ మెగా ర్యాలీకి బయలుదేరి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 01 (జనం సాక్షి) : రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఆదివారం ఢిల్లీలో జరిగిన ఓటు చోరీ మహాగర్జన సందర్భంగా రామలీల మైదానంలో జరుగు మహా ర్యాలీకి స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు భారీగా తరలివెళ్లారు.ఈ కార్యక్రమం లో స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు అంబటి కిషన్ రాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతి జయపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షు డు జగదీశ్ చందర్ రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, చిల్పూర్ మండల అధ్యక్షుడు చిర్ర నాగరాజుగౌడ్, రఘునాథపల్లి మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ధర్మ సాగర్ మండలాధ్యక్షుడు పెసరు రమేష్, వేలేరు మండ ల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, జాఫర్గడ్ మండల అధ్యక్షుడు ఐలయ్య,నాయకులు భూక్య రాజేష్ నాయక్, బొమ్మిశెట్టి బాలరాజు, క్రాంతి, నాగరాజు, గడ్డమీది సురేష్, తీగల కరుణాకర్ రావు, ప్రసాద్, ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

హతీరాం బాబాజీ 497వ జయంతి మహోత్సవాలను విజయవంతం చేయాలి

తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు వాంకుడోత్ రవి నాయక్



కేసముద్రం,నవంబర్ 1 (జనం సాక్షి):మహంత్ శ్రీ స్వామి హతీరాం బాబాజీ 497వ జయంతి మహోత్సవాలను విజయవంతం చేయాలని తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాంకుడోత్ రవి నాయక్ పిలుపునిచ్చారు. నవంబర్ 5, 6 తేదీల్లో తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించనున్న ప్రత్యేక ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలు,సనాతన ధర్మ విలువలు, భక్తిభావం సమాజానికి గొప్ప మార్గదర్శకాలని పేర్కొన్నారు.మహంత్ శ్రీ స్వామి హతీరాం బాబాజీ జీవితం భక్తికి, ఆధ్యాత్మికతకు, గురుభక్తికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మహంత్ శ్రీ స్వామి హతీరాం బాబాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు గణపతి పూజలు, హోమాలు,సత్యనారాయణ స్వామి వ్రతం,భజనలు, స్వామివారి జన్మసమాధి స్థలానికి పల్లకీ యాత్ర, మహాభోగ్ పూజ,అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ మహోత్సవాల్లో పాల్గొని,కుటుంబ సమేతంగా స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని పిలుపునిచ్చారు. మహోత్సవాల నిర్వహణకు కృషి చేస్తున్న ట్రస్ట్ చైర్మన్, సభ్యులు,ప్రచార,ఆహ్వాన కమిటీ సభ్యులకు రవి నాయక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భక్తుల సహకారంతో స్వామివారి 497వ జయంతి మహోత్సవాలు అత్యంత వైభవంగా, విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు.

అల్లం సోమయ్యకు కాంగ్రెస్ నేతల ఘన నివాళి



దేవరుప్పుల, నవంబర్ 1 (జనం సాక్షి) మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అల్లం సోమయ్య మృతి పట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గ్రామ సర్పంచ్ కౌడగాని అనూష నర్సింగరావు ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పార్టీకి సోమయ్య చేసిన సేవలను స్మరించుకుంటూ, బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కూకట్ల కొమురయ్య, ఉపాధ్యక్షుడు దండు వెంకన్న, వార్డు సభ్యులు మల్ రెడ్డి మన్మధ రెడ్డి, పులిగిల్ల మల్లయ్య, , , మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అఖిల్ దేవ్ పులిగిల్ల తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ చైర్మన్ క్రాంతికుమార్‌కు ఘన సన్మానం



ఉట్నూర్ అక్టోబర్ 31 (జనం సాక్షి)ఇటీవల రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ క్రాంతికుమార్‌ను ఉట్నూర్ మండలం లింగోజీ తాండ ఎక్స్ రోడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మాయ హరినాయక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాయ హరినాయక్ మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తూ, పేదలు, నిరుపేదలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ క్రాంతికుమార్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజ సేవలో తనదైన ముద్ర వేయాలని కోరుకున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేసి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీ పి ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంజీవ్ బాదుర్ శరత్ కుమార్ నికేష్ రాజు స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొని డాక్టర్ క్రాంతికుమార్‌కు అభినందనలు తెలిపారు.

ఏక్తా దివాస్ పరేడ్‌లో సర్పంచ్ పబ్బు సతీష్



కమలాపూర్, నవంబర్ 01 (జనం సాక్షి) :- దేశ తొలి ఉపప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని గుజరాత్ రాష్ట్రంలోని నర్మదా జిల్లా ఏక్తా నగర్ లో నిర్వహించిన జాతీయ ఏక్తా దివాస్ పరేడ్ లో హనుమకొండ జిల్లా కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ పాల్గొన్నారు. గుజరాత్ రాష్ట్రంలోని కెవాడియా (ఏక్తానగర్) లో రాష్ట్రీయ ఏక్తా దివస్ ఉత్సవ్ కు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఆహ్వానితులను ఆహ్వానించారు. హన్మకొండ జిల్లా నుంచి పబ్బు సతీష్ (సర్పంచ్, కమలాపూర్), కోడిమాల శ్రీనివాసరావు (పూర్వ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్), ఉత్తమరాజు వికాస్(సమాజ సేవకుడు), ఒంటెల నికితాంజలి (వ్యాపార రంగం), సాయికిరణ్ రాథోడ్(విద్యార్థి కేయూ) ఎంపికైన వీరంతా గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి నోడల్ ఆఫీసర్ ఆరెపల్లి సుమన్ ఆధ్వర్యంలో గుజరాత్ కు తరలివెళ్లి స్టాట్యూ ఆఫ్ యూనిటీ(సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం) సందర్శించి శుక్ర, శనివారం రెండు రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరైన వేడుకల్లో వీరు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. వేడుకల అంతరం ఆదివారం వారు హనుమకొండకు తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, పలు శాఖల అధికారులకు సర్పంచ్ పబ్బు సతీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి అరుదైన గౌరవం పొంది వేడుకల్లో ఆహ్వానితులుగా పాల్గొనడం అరుదైన అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంతో దేశం, సమాజం పట్ల మాకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.

గ్రాడ్యుయేట్లంతా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు శీలం శ్యామ్



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 01 (జనం సాక్షి) : గ్రాడ్యుయేట్లంతా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసు కోవాలని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు శీలం శ్యామ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న మేధావులు తమ ఓటు హక్కుతో సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవా లని, ప్రజల కోసం పనిచేసే అభ్యర్థులకు పట్టం కట్టాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు అత్యంత కీలకమని, చదువుకున్న గ్రాడ్యు యేట్లు తమ ఓటుతో సమర్థ వంతమైన నాయక త్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు చదువుకున్న మేధావులు తమ అభిప్రాయాన్ని, ఆలోచనలను ఓటు హక్కు ద్వారా వ్యక్తపరిచే గొప్ప అవకాశమని పేర్కొన్నా రు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ, ప్రజా సమస్య లపై పోరాడే నాయకులను గుర్తించి, తమ ఓటు హక్కు ద్వారా సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ల పాత్ర ఎంతో కీలకమని, రాష్ట్ర పరిపాలన,ప్రజా సమస్య ల పరిష్కారంపై అవగాహన కలిగిన నాయకత్వా న్ని ఎన్నుకునే బాధ్యత చదువుకున్న వారిపై ఉందన్నారు.ఇంకా కొద్ది రోజులే సమయం ఉన్నం దున అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఆలస్యం చేయ కుండా తమ ఓటును నమో దు చేసుకోవాలని శీలం శ్యామ్ విజ్ఞప్తి చేశారు.

మిత్రుడి కుటుంబానికి రూ.20.000 ఆర్థిక సహాయం అందజేత



మొగుళ్ళపల్లి, జనం సాక్షి నవంబర్ 01;- కాలం ఎంత దూరం తీసుకెళ్లినా జీవిత ప్రయాణంలో కొన్ని స్నేహబంధాలు తోడై ఉంటాయి. అలాంటి అరుదైన స్నేహానికి నిదర్శనంగా తోటి మిత్రులు నిలిచారు. మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2003-04 బ్యాచ్ మిత్రుడు పేర్వల రామారావు మరణించడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషాద వార్త తెలుసుకున్న తోటి మిత్రులు రామారావు కుటుంబానికి ధైర్యం చెబుతూ, బాధలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించి రెండు రైస్ బ్యాగ్‌లు, నిత్యవసర వస్తువులు ,రూ.20,000 ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి

టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ: వైస్ చైర్మన్ మడికొండ శ్రీను



ఆత్మకూరు నవంబర్ 1 (జనం సాక్షి): రాజ్యాంగాన్ని కాపాడుతూ గౌరవించే విధంగా ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, ప్రజల హక్కులను కాలరాస్తున్నటువంటి జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వైఖరికి నిరసనగా ఆదివారంరోజు ఢిల్లీలోని రాశీలీలా మైదానంలో జరుగుతున్న సభ గ్రౌండ్ కు ఉదయాన్నే హాజరైన టీపీసీసీ ఏస్సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్-ఛైర్మెన్లు డాక్టర్: మడికొండ శ్రీను, అర్షం అశోక్, బొజ్జం సాయి కుమార్, వెలకంటి అరుణ్ తదితరులు ఉన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి జిట్టబోయిన కొమురెల్లి యాదవ్



పాలకుర్తి నవంబర్ 01 (జనంసాక్షి) ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల సందర్భంగా అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని, పట్టబద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ నాయకులు జిట్ట బోయిన కొమురెల్లి యాదవ్ కోరారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని బమ్మెర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకు లతో ఇంటింటా గ్రాడ్యుయేట్స్ ను కలిసి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, రానున్న ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటుతోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల న్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు జోగు గోపి, యువజన నాయకులు జోగు ఆంజనేయులు,వంగాల గణేష్.జున్ను సంపత్,తోకల శోభన్,బత్తిని రాజు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గండి భాస్కర్

ఉపాధ్యక్షుడిగా బలుగుల లింగస్వామి



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 01 (జనం సాక్షి) : మండలంలోని కొత్త పెళ్లి గ్రామంలో ఆదివారం రోజున ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్‌ల ఆధ్వర్యంలో కొత్తపెళ్లి ఆటో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గండి భాస్కర్,ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడిగా బలుగుల లింగస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడు గండి భాస్కర్, ఉపాధ్యక్షుడు బలుగుల లింగస్వామి మాట్లాడుతూ తాము ఈ బాధ్యతలు చేపట్టడం మాకు లభించిన గొప్పగా గౌరవంగా భావిస్తున్నామని, మాపైనమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మా తోటి డ్రైవర్లకు ప్రతి ఒక్కరికి హృదయ పూర్వకంగా శుభాభివందనా లు తెలియజేస్తున్నాను. ఆటో డ్రైవర్ల అభివృద్ధి కోసం నాతోటి ఆటో ఆటో డ్రైవర్ల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని తెలియజేశారు. ఆటో డ్రైవర్ల అందరి సహకారం సలహాలు నాకు ఎప్పు డూ ఉండాలని కోరారు. ఆటో కార్మికుల సమస్య ల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. తమకి ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండిగ రవి, గోవిందు లింగస్వామి, మారబోయిన శేఖర్, గోవిందు నాని, గోవిందు వెంకటేష్, సమ్మయ్య, ఇసాక్, గోవిందు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు పెట్టకుంటే ఉద్యమమే

బైలా కమిటీని తిరస్కరిస్తున్నాం టి యు డబ్ల్యూ జే హెచ్చరిక

ఎన్నికల నిర్వహణకు అడ్వైజరీ, స్టీరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్1 (జనం సాక్షి) :గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రస్తుత కమిటీని రద్దు చేసి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ డిమాండ్ చేసింది. హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో ఈ మేరకు పలు కీలక తీర్మానాలను ఆమోదించింది. ప్రెస్ క్లబ్ కమిటీ కాలపరిమితి ముగిసి రెండేళ్లు గడిచినా ఎన్నికలు నిర్వహించకపోవడంపై సమావేశం విచారం వ్యక్తం చేసింది. ఎన్నికల నిర్వహణకు తక్షణమే అడ్వైజరీ కమిటీని ప్రకటించాలని, రెండు జిల్లాల యూనియన్ నాయకులతో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. గత ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ కమిటీలో సభ్యులుగా నియమితులైన యూనియన్ సభ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ప్రకటించిన బైలా కమిటీని తిరస్కరిస్తున్నట్లు యూనియన్ స్పష్టం చేసింది. పాత బైలాను అనుసరించి ఎన్నికైన కమిటీ అదే బైలాను విస్మరించడం అనైతికమని పేర్కొంది. బైలా కమిటీ పేరుతో కాలయాపన చేయడం కుదరదని స్పష్టం చేస్తూ, ఆ కమిటీలో ఉన్న తమ యూనియన్ నాయకులు వైదొలగాలని నిర్ణయించింది.సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని తీర్మానించింది. ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కోసం దశలవారీగా ఉద్యమాలు చేపట్టేందుకు యూనియన్ సభ్యులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చింది.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ, డెస్క్ జర్నలిస్టుల కన్వీనర్ సంకె శంకర్ రావు, రాష్ట్ర నాయకులు చిలుముల సుధాకర్, కక్కెర్ల అనిల్ కుమార్, పొగాకుల అశోక్, దొంతు నవీన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కాపురి సుధాకర్, కార్యదర్శి హర్షం రాజ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భూరం ప్రశాంత్, కార్యదర్శి తాళ్లపల్లి వేణుగోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవనీత్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్ కుమార్, బొడిగ శ్రీను, ఈసీ సభ్యులు కమటం వేణుగోపాల్, శ్రీకాంత్, డిజిటల్ మీడియా అధ్యక్షుడు అరెల్లి కిరణ్, కార్యదర్శి నాగరాజు, కెమెరామెన్ అధ్యక్షుడు చందు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి

అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి



చెన్నారావుపేట, నవంబర్ 1(జనం సాక్షి): దళితుల పై దాడి చేసిన నిందితులను వెంటనే రిమాండ్ చేయాలని అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు చిలపాక ప్రవీణ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల అరుణ్ కుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ నాయకులు సాధు నర్సింగరావు, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసి చెన్నారావుపేట మండల నాయకులు అలువాల శ్రీనివాస్ లు దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శించారు. ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో భాగంగా ఆనవాయితీగా వస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన బొమ్మెర కొమ్మాలు తో పాటు మరి కొంతమంది యధావిధిగా డప్పు చప్పులతో గ్రామ పెద్దలు చింతకింది అశోక్ ఇంటికి వెళ్లి వారిని తీసుకువస్తుండగా ఇదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన దొనకొండ కర్ణాకర్ రెడ్డి రెండెడ్ల శరత్ రెడ్డి, భరత్ రెడ్డి, తాటికొండ రాకేష్, చింతకింది దినేష్ లు కొమ్మాలుతో పాటు మరికొంతమందిని కులం పేరుతో దూషిస్తూ గ్రామ ప్రజలు అందరి సమక్షంలో వారిపై భౌతిక దాడులు చేయడం జరిగిందన్నారు.ఇది పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని ఖండించారు.అలాగే బాధితులు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా 23వ తారీకున వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పలు సెక్షన్లలో నమోదు కాగా నాటి నుండి నేటి వరకు నిందితులను ఇప్పటివరకు రిమాండ్ చేయకపోవడం చాలా విచారణకరమన్నారు. అలాగే నర్సంపేటకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే మాధవ రెడ్డి తన సొంత మండలమైన చెన్నారావుపేట మండలంలో ఇలా జరగడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని నాటి నుండి నేటి వరకు బాధితులను మాధవ రెడ్డి పరామర్శించకపోవడం శోచనీయమన్నారు. నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలని లేని యెడల బాధితుల పక్షాన కుల సంఘాలు, ప్రజాసంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం చెన్నారావుపేట మండల అధ్యక్షులు మంచాల హరీష్, ప్రధాన కార్యదర్శి మేకల చందు, మండల నాయకులు ఒంటరి రాములు, బీసీ, ఎస్సీ ఎస్టీ జాక్ చెన్నారావుపేట మండల ఉపాధ్యక్షులు మంతెన బాబు, ప్రధాన కార్యదర్శి పసునూరి స్వామియేల్, నాయకులు చిలపాక రాకేష్, బొమ్మల రవీందర్, బరపట్ల అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్స్‌కు ,ఆర్డర్ కాఫీ ఇప్పించండి సారూ...!

శాసన మండలి సభ్యులు పింగిలి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శానిటేషన్ స్వీపర్స్



గూడూరు,నవంబర్01(జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్స్ (స్వీపర్స్)కార్మికులకు గుర్తించి మాకు ప్రొసీడింగ్ ఆర్డర్ ను ఇప్పించాలని కోరుతూ శాసన మండలి సభ్యులు పింగిలి వెంకట్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తున్న జిల్లా శానిటేషన్ వర్కర్స్.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు నెమ్మది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 20 సంవత్సరాలుగా శానిటేషన్ వర్కర్స్ గా(స్వీపర్స్)గా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల, మరుగుదొడ్ల పరిశుభ్రత,పరిసరాలను ప్రతి రోజు శుభ్రం చేస్తూ ఉదయం నుండి సాయంత్రం వరకు వెట్టి చాకిరీ చేస్తూన్నప్పటికీ ప్రభుత్వం మాకు ఇప్పటి వరకు ప్రొసీడింగ్ కాఫీ ఇవ్వకపోవడం బాధాకరమని, దీనితో ప్రభుత్వం తీసుకు వస్తున్న ప్రమాద భీమా,ఉద్యోగ భద్రత,పిఎఫ్,ఈఎస్ఐ,వంటి సదుపాయలను కోల్పోతున్నామని,మాకు ఎఫ్ఆర్ఎస్,ఐడి కార్డు ఉన్నయని పింగిలి వెంకట్ రెడ్డిని కోరుతూ ప్రభుత్వం,సంబంధిత అధికారులతో మాట్లాడి మాకు జాయినింగ్ ఆర్డర్ కాపీలను ఇప్పించాలని వేడుకొన్నారు. ఈకార్యక్రమంలో బషీకాల మంజుల, బోడ సునీత, చాగంటి రవి,హెచ్చు సారమ్మ,హెచ్చు సునీల్, మదాసి సుధాకర్,నాగబెల్లి కృష్ణ వేణి, ఫస్తాం సారమ్మ, పసునూరి రమేష్, ఇమ్మడి వెంకటేశ్వర్లు,చింతలూరి ఉమారాణి,బోడ తారసింగ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన కల్పించిన జనసేన నాయకులు



తొర్రూరు , నవంబర్ 1(జనం సాక్షి):తొర్రూరు పట్టణ కేంద్రంలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా పలువురు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, తొర్రూరు పోలీస్ శాఖ సిబ్బందిని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్సీ కోఆర్డినేటర్లు సైదుల శ్రీనివాస్ కందుల రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష పార్టీలు నిరుద్యోగులకు గ్రాడ్యుయేట్లకు చేసిందేమీ లేదన్నారు. అధికార ప్రతిపక్షాలకు ప్రత్యామ్నాయంగా గ్రాడ్యుయేట్ల గొంతుకను బలంగా వినిపించడానికి జనసేన పార్టీ ముందుకు వస్తుందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడల శ్రీనివాస్ కి మద్దతు ఇవ్వాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రైవేటు కళాశాల యాజమాన్య అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసచారి, కోటగిరి కుమార్ గౌడ్, బైన రఘుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ నాయకులు కుంభం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ఆయుధమని పిలుపునిచ్చారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

పాల్గొన్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 01 (జనం సాక్షి) : స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో 6, 7, 8, 9వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజ్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ, విస్తృతంగా పర్యటిస్తూ, అర్హులైన పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కిషన్ రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని పట్టభ ద్రుల గొంతుకను శాసనమండలిలో వినిపించాలం టే ప్రతి అర్హులైన పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలని,త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ గెలిపించాల ని కోరారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్, వివ్ చౌదర పెళ్లి సంపత్ రాజు, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, ఇన్‌చార్జీలు మామిడాల శ్రీనివాస్, సింగపురం రాజు, 6వ వార్డు అధ్యక్షుడు బాస్కుల ఎల్లయ్య,7వ వార్డు అధ్యక్షుడు మడికం టి రవి, 8వ వార్డు అధ్యక్షుడు ఆకుల నాగరాజు, 9వ వార్డుఅధ్యక్షుడు బాస్కుల నాగరాజు,రమేష్, మాదిరెడ్డి రాఘవ రెడ్డి , ఆకుల రవి, సత్తు రవీంద ర్, ఐలపాక శ్రీనివాస్, జాబు గణేష్, చేపూరి కొమురయ్య, బాస్కుల అనిల్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనంలో నీళ్లు లేక అల్లాడుతున్న పది హేను వందలమొక్కలు

- **నర్సరీలో వేల మొక్కలు వాడిపోయి మాడిపోయాయి!**
- **బోరు, మోటారు, ట్యాంకర్ ఉండి ఏం లాభం?**
- **మొక్కల పక్కనే తడి, పొడి, ప్లాస్టిక్ చెత్త కుప్పలు**
- **ప్రకృతి వనం కాస్తా చెత్తకుండీగా మార్పు!**
- **సెక్రటరీ, పాలకవర్గం, ఈసీ ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యమే కారణం.. ప్రజల్లో తీవ్ర ఆగ్రహం!**



గోవిందరావుపేట : నవంబర్(జనం సాక్షి)

పాపయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీ దారుణ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారాయి. ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి పెంచిన పచ్చదనం అధికారుల నిర్లక్ష్యంతో కళ్ల ముందే మాడిపోతోంది. నువ్వు పంపిన ఫొటోలే (01/11/2026) ఇందుకు సాక్ష్యం. నీళ్లు లేక అల్లాడుతున్న పది హేనువందల మొక్కలు.. నర్సరీలో వేల మొక్కలు ఎండిపోయాయి. ప్రకృతి వనంలో సుమారు పదిహేను వందల మొక్కలు, పంచాయతీ భవనం చుట్టూ వంద మొక్కలు నీళ్లు లేక వాడిపోతున్నాయి. బోరు, మోటారు, ఫోటోలో కనిపిస్తున్న వాటర్ ట్యాంకర్ అందుబాటులో ఉన్నా ఒక్క మొక్కకు కూడా నీళ్లు పోసిన దాఖలాలు లేవు.అంతేకాదు, విశ్వసనీయ సమాచారం ప్రకారం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీలో వేల కొద్దీ మొక్కలు నీళ్లు లేక ఎండిపోయాయి. నర్సరీ కవర్లలో ఉన్న మొక్కలు చెల్లాచెదురుగా నేలపై పడి ఉన్న ఫోటోలు ఇందుకు నిదర్శనం. ప్రకృతి వనం కాస్తా చెత్తకుండీగా మార్పు: మొక్కలను కాపాడాల్సిన చోట మొక్కల పక్కనే తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ చెత్తను వేరు చేయకుండా కుప్పలుగా పడేసి ప్రకృతి వనాన్ని చెత్తకుండీగా మార్చేశారు. **బాధ్యత ఎవరిది? – నలుగురి నిర్లక్ష్యం:** ఈ దారుణంపై గ్రామంలో ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. సెక్రటరీ, పాలకవర్గం, ఈసీ అధికారి, ఫీల్డ్ అసిస్టెంట్ నలుగురి నిర్లక్ష్యం వల్లే మండలంలో ఒక గ్రామ పంచాయతీ పరిధిలో వేల మొక్కలు ఎండిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈజీఎస్ అధికారులను అడిగితే “ఆగస్టు నెలలోనే అన్ని నర్సరీ లో ఉన్న మొక్కల పెంపకం ప్రకృతి వనాలను గ్రామపంచాయతీలకు, సెక్రటరీలకు అప్పగించాం, ఇక మాకు సంబంధం లేదు” అంటూ ఈసీ చేతులెత్తేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ మాత్రం “కొత్త పంచాయతీ భవనం కట్టడంతో చుట్టూ మొక్కలు పెట్టాం” అని మొక్కుబడి సమాధానం ఇస్తున్నారే తప్ప, మొక్కలు ఎందుకు ఎండిపోతున్నాయో చెప్పడం లేదు.సెక్రటరీ, పాలకవర్గం అటు నర్సరీని, ఇటు ప్రకృతి వనాన్ని పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ సొమ్ము వృథా అయ్యి, పచ్చదనం లక్ష్యం నీరుగారిపోతోంది. **మండల యంత్రాంగం కదలాలి:** పాపయ్యపల్లి ప్రకృతి వనం, నర్సరీ పరిస్థితిపై ఎం.పీ.డీ.వో., డి. ఎల్ .పి. ఓ., ఈ.జీ.ఎస్. పి.డి . వెంటనే స్పందించి విచారణ జరపాలని, బోరు ఉన్నా నీళ్లు పోయకుండా, చెత్త కుప్పలుగా మార్చి వేల మొక్కలను ఎండబెట్టిన సెక్రటరీ, పాలకవర్గం, ఈసీ లపై చర్యలు తీసుకుని, మొక్కలకు వెంటనే నీళ్లు పోయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ భవన్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ

మోడీ, అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ఓట్ల చోరీ రాజకీయాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన ఓట్ బచావో -- దేశ్ బచావో పిలుపు మేరకు న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క నాయకత్వంలో న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు కాంగ్రెస్ జెండాలు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ పాదయాత్రలో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ ఇచ్చిన ఓట్ బచావో -- దేశ్ బచావో పిలుపు కాంగ్రెస్ పార్టీకి ఒక బాధ్యతతో కూడిన ఉద్యమమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చే ప్రతి పిలుపును గౌరవిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పూర్తి స్థాయిలో భాగస్వాములవుతాయని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేస్తూ ఓట్ల చోరీకి పాల్పడుతోందని సుగుణక్క ఆరోపించారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది మాత్రమే కాదని, దేశంలోని ప్రతి ఓటరు హక్కులను కాపాడే జాతీయ ఉద్యమమని ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని, మోడీ, అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ఓటు చోరీ రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతూ, పార్టీ అధిష్టానం ఇచ్చే ప్రతి పిలుపునకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా స్పందించి పోరాటం కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జి శ్యాంనాయక్,మండలాల అధ్యక్షులు రాపర్తి మురళి,ఇమ్రాన్, సుజాహిద్ ఖాన్, రమేష్ జాదవ్, కిషన్ గౌడ్,చనర్కర్ మహేష్, పలువురు డీసీసీ కార్యవర్గ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గూడాల్లో మోగిన.. దండారి దరువు ప్రారంభమైన గుస్సాడీ నృత్యాలు



కెరమెరి, నవంబర్ 1 (జనంసాక్షి) ఆదివాసీల ఆరాధ్య పండుగ, జల్-జంగల్-జమీన్ సంస్కృతికి ప్రతీక అయిన దండారి-గుస్సాడీ ఉత్సవాలు ఆదివారం నుంచి కెరమేరీ మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. దీపావళి పండుగకు 6 రోజుల ముందు వచ్చే భోగి పండుగ నుండి ఈ సంబురాలు మొదలవుతాయి.

10 రోజుల పాటు గూడెం గూడెం తిరిగే దండారి:

ఆదివాసీ సంప్రదాయం ప్రకారం ఆశ్వయుజ పౌర్ణమి తర్వాత వచ్చే మంచి రోజున ఇండ్లు, వాకిళ్లు అలికి, ఊరి పటేల్ ఇంటి ముందు ముందా (పెద్ద కర్ర స్తంభం)పాతి దాని చుట్టూ గుండ్రంగా నృత్యాలు చేస్తూ దండారిని ప్రారంభిస్తారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 1000 దండారి బృందాలు ఉండగా, కొమరం భీం జిల్లాలోనే 247 బృందాలు ఉన్నాయి. ఒక్కో దండారి బృందంలో 15-35 మంది యువకులు ఉంటారు.

గుస్సాడీ వేషం అంటేనే ప్రత్యేకం:

దండారి ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణ గుస్సాడీ నృత్యం తలపై 1500 నుండి 2000 నెమలి ఈకలతో తయారు చేసిన టోపీ చేతిలో మంత్ర దండం, మెడలో రుద్రాక్ష మాలలు కాళ్లకు, నడుముకు గజ్జెలు, ముఖానికి విభూతి, నల్లటి-తెల్లటి చారలుభుజాన జంతు చర్మం, గోగు నారతో చేసిన మీసాలు ఇలా శ్రీకృష్ణుడు, పరమశివుడి రూపంలో కనిపిస్తారు గుస్సాడీలు. కోరికలు నెరవేరాలని యువకులు 10 రోజులు నియమ నిష్టలతో దీక్ష పాటిస్తారు - స్నానం చేయకుండా, నేలపైనే పడుకుంటారు. **భోగి నుండి కోలాబోడి వరకు:**మొదటి రోజు భోగి దండారి పెన్ (దేవుడు), ఎత్మాసూర్ దేవతను, పర్ర, వెట్టే, కోడల్ వంటి వాయిద్యాలను పూజిస్తారు. తర్వాత 9 నుండి 10రోజుల పాటు ఒక గూడెం నుండి మరో గూడానికి తిరుగుతూ నృత్యాలు చేస్తారు. చివరి రోజు కోలాబోడి తో ఉత్సవాలు ముగుస్తాయి. మహిళలు కూడా లయబద్ధంగా కోలాటం నృత్యాలు చేస్తారు. **ప్రభుత్వ చేయూత:** ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రతి దండారి బృందానికి రూ.15,000 చొప్పున మొత్తం రూ.1.50 కోట్లు విడుదల చేసింది.

బాల భాస్కర్ జన్మదినం సందర్భంగా అన్నదానం



బెల్లంపల్లి, నవంబర్ 1, (జనంసాక్షి) తెలంగాణ కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి బాల భాస్కర్ జన్మదినం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదానం, పండ్లు పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు, మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, రోగులకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం, పండ్లు పంచారు. డాక్టర్ పి బాల భాస్కర్ తెలంగాణ కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్గా ప్రస్తుతం సేవలు అందిస్తున్నారు. ఆయన ఉన్నత విద్యావేత్తగాను, ఉన్నతాధికారి హోదాలోనూ అన్ని వర్గాల వారికి అండగా ఉంటున్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఎంతో సహాయకారిగా ఉంటున్నారు. కళాశాల విద్యాశాఖ పరిధిలో పనిచేసే అన్ని రకాల అధ్యాపకులకు అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నారు. అలాంటి గొప్ప వ్యక్తి పేరు మీద అన్నదానం చేయడం ఆనందంగా ఉందని భాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆనందం వ్యక్తం చేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అణు, సేవే లక్ష్యం సేవే మార్గంగా, మానవసేవే మాధవసేవ అనే ఉద్దేశంతో ట్రస్ట్ కొనసాగుతుందని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, ట్రస్ట్ సభ్యులు, సేవకులు ఇగురాపు భాస్కర్, జంగం రశ్విత, సింగతి అక్షర, పెద్దపల్లి లహస్య, రూపం కుమారి, దేవరకొండ వర్షిని, బొద్దున మహర్షిత్ పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలి

మున్సిపల్ కౌన్సిలర్ పొన్న రాజేష్

బిఆర్ఎస్ పార్టీకే గ్రాడ్యుయేట్స్ మద్దతు



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 01(జనం సాక్షి) : స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు లోని 8వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ పొన్న రాజేష్ సమక్షంలో ఇంటింటికీ,తిరిగి ఎమ్మెల్సీ ఎన్నికల గ్రాడ్యుయేట్స్‌ను ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరడం జరిగింది. సంబంధిత సర్టిఫికెట్లు ఇస్తే తామే స్వయంగా ఆన్లైన్ చేయిస్తామని, చాలామందివి చేయించామని పొన్న రాజేష్ తెలిపారు. ఇంటింటి కి తిరిగి గ్రాడ్యుయేట్స్ ను అడగగా ,గ్రాడ్యుయేట్స్ బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారని తెలిపారు.దాదాపు15 మంది నుండి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొని ఐది నెంబరు ఇవ్వడం జరిగిందని, మరో 10 మంది దరఖాస్తు కోసం ప్రూఫ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి మొదటి ప్రాధాన్యత ఓట్లు అత్యధికంగా పడేలా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్త లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాగల్ నుండి అత్యధిక మెజార్టీ తీసుకురావడమే లక్ష్యం గా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 8 వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేష్, బిఆర్ఎస్ నాయకులు అన్నెపు అనిల్ , చిక్కుడు సునీల్, మహమ్మద్ సాదిక్, రంగు రాకేష్ , ఆకుల విజయ్, షేక్ ఇమ్రాన్, పొన్న బోయిన శివ, వడ్లకొండ రాంబాబు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీ రామ్‌లీలా మైదానం ర్యాలీకి ఆదిలాబాద్ కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

తెలంగాణ భవన్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల సందడి

గుడిహత్నూర్, నవంబర్ 1,(జనం సాక్షి) న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహిస్తున్న భారీ ర్యాలీలో పాల్గొనేందుకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు ఉత్సాహంగా తరలివెళ్లారు. తెలంగాణ భవన్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు కాంగ్రెస్ జెండాలు చేతబూని పాదయాత్రగా బయలుదేరారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ సోయం బాపురావు, సాజిద్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డితో పాటు గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తొడసం దౌలత్ రావు, మావల, గాదిగూడ మండల అధ్యక్షుడు సిడం వామన్, సోనాల మండల అధ్యక్షుడు పోతన్న, బజార్‌హత్నూర్ మండల అధ్యక్షుడు విట్టల్, ఆదిలాబాద్ మండల అధ్యక్షుడు వెంకన్న యాదవ్, సాత్నాల మండల అధ్యక్షుడు బాపురావు, ఇచ్చోడ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, తలమడుగు మండల అధ్యక్షుడు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ భారీ ర్యాలీలో పాల్గొనేందుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ పాదయాత్రలో ఉత్సాహంగా ముందుకు సాగారు. కాంగ్రెస్ పార్టీ ఐక్యతను, కార్యకర్తల సమిష్టి కృషిని చాటిచెప్పేలా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

జిల్లా బీజేవైఎం

సోషల్ మీడియా కన్వీనర్‌గా అలుగొట్టు నవీన్ కుమార్

పార్టీ శ్రేణుల సన్మానం



కెరమెరి, నవంబర్ 1 (జనంసాక్షి) భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా ఇటీవల ఎన్నికైన అలుగొట్టు నవీన్ కుమార్ ను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెండ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎలగతి సుచిత్, జిల్లా ఇన్‌చార్జ్ మాదే మహేందర్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం గౌడ్ కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ "తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను, కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని తెలిపారు.

శ్రీ ఎర్రమ్మ తల్లికి ఘనంగా మొక్కులు సమర్పణ

- 2009 నుంచి కొనసాగుతున్న ఆనవాయితీ
- దసరా తర్వాత రెండో ఆదివారం ప్రత్యేక పూజలు

ఏటూరునాగారం, నవంబర్ 01(జనంసాక్షి) : మండలం కేంద్రంలోని శ్రీ ఎర్రమ్మ తల్లి ఆలయం వద్ద భక్తులు తమ మొక్కులను భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం వచ్చే రెండో ఆదివారం శ్రీ ఎర్రమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

2009 సంవత్సరం నుంచి స్థానిక భక్తులు, గ్రామ ప్రజల సహకారంతో ఈ సంప్రదాయం నిరంతరంగా కొనసాగుతున్నట్లు భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. సంప్రదాయం ప్రకారం మొక్కులు సమర్పించి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆదివారం జరిగిన



కార్యక్రమంలో మహిళలు, పురుషులు, చిన్నారులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా సామగ్రితో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు, పూలు, పండ్లు తదితర నైవేద్యాలను సమర్పిస్తూ తమ భక్తిని చాటుకున్నారు. ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అమ్మవారికి తన వంతుగా కానుక అందించారు. శ్రీ ఎర్రమ్మ తల్లి పట్ల తమకు అపారమైన విశ్వాసం ఉందని, ప్రతి సంవత్సరం ఈ ప్రత్యేక రోజున మొక్కులు చెల్లించడం తమ కుటుంబ సంప్రదాయంగా మారిందని పలువురు భక్తులు తెలిపారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా పాల్గొని ఈ ఆనవాయితీని కొనసాగించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వంగూరి నాగేశ్వరరావు, అర్చకులు సూర్యనారాయణ, వలస శ్రీనివాస్, గుర్రపు రంగయ్య, చిన్న తిరుపతి, కర్ర రవీందర్, వార్డు సభ్యులు నాగరాజు, నల్లబోయిన కోటయ్య మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఢిల్లీకి మహా హస్తం సేన

మహాదేవపూర్, నవంబర్ 1 (జనంసాక్షి): భారత కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఓట్ బచావో దేశ్ బచావో, నిరసన కార్యక్రమానికి మహాదేవపూర్ ఉమ్మడి మండలం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది. ఆదివారం రోజు దేశ రాజధాని ఢిల్లీకి చెరి అక్కడ ఉన్నటువంటి ఏపీ భవన్ వద్ద ఉన్నఢిల్లీ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద చలో ఢిల్లీ ఓట్ బచావో దేశ్ బచావో, కరపత్రం ప్రదర్శిస్తూ నినాదాలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జవ్వాజి తిరుపతి, అస్రార్ ఖురేషి, మూతి సాంబయ్య నవీన్, లేతకారి రాజబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివరాజు, తుపాతు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

ఆదివాసీ హక్కుల సాధన కోసం పోరాడిన వీరుడు కొమురం భీమ్

సిర్పూర్ టీ నవంబర్ 01 (జనంసాక్షి) : ఆదివాసీ హక్కుల సాధన కోసం పోరాడిన వీరుడు కొమురం భీమ్ 89వ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ ఆశ్రమ బాలికల పాఠశాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీడం మాణిక్, గంట గోపాల్, సర్పం అర్జున్, గేడం నగేష్, మానేపల్లి యుగేందర్, టెకం బిక్షపతి, భీమ్ రావు, ఎం. వెంకటేష్, గాడమా జంగు, పూజారి మహేష్, ఓదెలు, సీడం భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- టీయుడబ్ల్యుజె- ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి

మహబూబాబాద్,నవంబర్ 01(జనం సాక్షి): ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ, ఎప్పటికప్పుడు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వార్తల రూపంలో ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డులను, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, అందించాలని టీ యు డబ్ల్యు జె- ఐ జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు నూతన కమిటీ కృషి చేయాలని ఆకాక్షించారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన మండల కమిటీని అభినందించారు. టీయుడబ్ల్యుజె- ఐజెయు



చిన్నగూడూరు మండల అధ్యక్షులుగా బోయిని నరేంద్ర (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శి గా గండి ప్రవీణ్ (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా గాడిపెల్లి సందీప్ (మన సాక్షి), కోశాధికారి గా దుంపల శ్రీనివాస్ (తొలి వెలుగు), సహాయ కార్యదర్శి గా మాచర్ల ఉపేందర్, సభ్యులు శ్రీరాం సాంబయ్య (వార్త), గునిగంటి మహేష్ (తొలి వార్త). ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గాడిపెల్లి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు అనంతగిరి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా ప్రచార కార్యదర్శిగా ఎలిమిల్ల రఘు

ములుగు ప్రతినిధి, నవంబర్ 01(జనంసాక్షి) : తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ములుగు జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా, ములుగు జిల్లా ప్రచార కార్యదర్శిగా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఎలిమిల్ల రఘును నియమించారు. తెలంగాణ ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమల్ల రవికుమార్ ఆదేశానుసారం, ములుగు జిల్లా అధ్యక్షులు రేండ్ల సంతోష్ ఈ నియామకం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జేఏసీకి మద్దతుగా నిలిచి, ఉద్యమకారులకు సహాయ సహకారాలు అందించినందుకు గుర్తించి ఎలిమిల్ల రఘును జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎలిమిల్ల రఘు మాట్లాడుతూ, తనకు ఈ బాధ్యత అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల హక్కుల కోసం సమర్థవంతంగా పోరాటం చేస్తానని, వారికి న్యాయం



జరిగే వరకు పోరాటం ఆపబోనని ప్రతిజ్ఞ చేశారు. ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఓడపెల్లి శ్యామ్ కృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ జినకల లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షుడు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపేట మాజీ సర్పంచ్ గట్టు కుమార్, సీనియర్ ఉద్యమకారులు గట్టు శీను, పెరుమాండ్ల పున్నం, గట్టు చిన్న రాజయ్య, జిల్లెల్ల వెంకటరెడ్డి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మెగా హెల్త్ క్యాంప్

మహబూబాబాద్,నవంబర్ 01 (జనం సాక్షి): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 24వ వార్డు ఇందిరా కాలనీ స్కూల్ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ లీగల్ అడ్వైజర్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిబిరంలో ఫైర్వర్సన్ పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య శిబిరం ద్వారా



ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అభినందించారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఈ వార్డులో పేద ప్రజల కోసం ఆలోచించి మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయం అన్నారు. పేద ప్రజలకు, వైద్యం కూడా చేయించుకోలేని వృద్ధుల కోసం అలాగే మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించే వారికి ఎల్లప్పుడూ మా వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వార్డు కౌన్సిలర్లు సాల్వాయి దిలీప్, పద్మం ప్రవీణ్, వైద్యులు బాలు నాయక్ సంబంధిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో కాదిది.. కాంగ్రెస్ తెచ్చిన కృత్రిమ కరువు

దూరంలో ఉన్న కుప్పానికి చంద్రబాబు నాయుడు కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే, శ్రీశైలం ప్రాజెక్టు పక్కనే ఉన్న పాలమూరు ప్రాంతానికి రేవంత్‌రెడ్డి నీటిని ఎత్తిపోయ లేకపోయారని వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని, ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని హెచ్చరించిన ఇంజినీర్లకు బెల్ట్ ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదని, నీటి మట్టాలు పెరగకుండా చేసి కృత్రిమ కరువుకు కారణమైన సీఎం రేవంత్‌రెడ్డికే బెల్ట్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆరోపించారు. రూ.2 లక్షల రుణమాఫీ విషయంలోనూ అర్హులైన రైతులందరికీ ప్రయోజనం కల్పించడం లేదని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లలోనూ రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో జాప్యం, తేమ శాతం పేరుతో కోతలు విధించడం వల్ల రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. దళారుల బారిన పడకుండా రైతులకు మద్దతు ధర కల్పించాలని కోరారు. అప్పుల బాధలు, పంట నష్టాలతో ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులు అధైర్యపడవద్దని, వారి సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరఫున పోరాడుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిరంతరం నిలదీస్తామని స్పష్టం చేశారు.

అఖిల భారత పోస్టల్ ఎంప్లాయీస్ వరంగల్ డివిజనల్ సెక్రటరీగా బాల్నే రాజు



పర్వతగిరి నవంబర్ 01 (జనం సాక్షి) : అఖిల భారత పోస్టల్ ఎంప్లాయ్ వరంగల్ డివిజనల్ సెక్రటరీగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన పోస్ట్ మాస్టర్ బాల్నే రాజు ఎన్నికయ్యారు.వరంగల్ రీజినల్ స్థాయిలో నిర్వహించిన సమావేశంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మహమూద్ ఖాదర్,మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో బాల్నే రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.?ఈ సందర్భంగా నూతన డివిజనల్ సెక్రటరీ బాల్నే రాజు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంఘ నాయకులకు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల హక్కుల పరిరక్షణతో పాటు, పోస్టల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడతానని ఆయన హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో గ్రూప్ సెక్రటరీ సీతారాం, నాయకులు అనిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. డివిజనల్ సెక్రటరీగా ఎన్నికైన బాల్నే రాజుకు పలువురు పోస్టల్ ఉద్యోగులు, స్థానికులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

పోటీ పరీక్షల్లో విజయం సాధించే వరకు

ఉచిత శిక్షణ, గ్రాండ్ టెస్టుల కొనసాగింపు

- గ్రాండ్ టెస్టుకు 713 మంది అభ్యర్థుల హాజరు
- మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్



మంచిర్యాల ప్రతినిధి (జనంసాక్షి) : కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలతో పాటు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మంచిర్యాల జిల్లా యంత్రాంగం,జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని డీసీపీ ఏ భాస్కర్ తెలిపారు. యువతకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా సుమారు 500 మంది అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలను కల్పిస్తూ హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. అభ్యర్థుల సామర్థ్యాన్ని అంచనా వేయడంతో పాటు పోటీ పరీక్షలకు మరింత సమర్థవంతంగా సిద్ధం చేసేందుకు శిక్షణలో భాగంగా క్రమం తప్పకుండా గ్రాండ్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో నిర్వహించిన గ్రాండ్ టెస్ట్‌కు మొత్తం 713 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ గ్రాండ్ టెస్ట్ నిర్వహణను స్వయంగా సందర్శించి పరిశీలించారు.పరీక్ష నిర్వహణ విధానం, అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు,పరీక్షా ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ..... రాబోయే నవంబర్ చివరి వారంలో, డిసెంబర్ 19న జరగనున్న కానిస్టేబుల్,ఎస్ఐ పరీక్షల వరకు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని తెలిపారు. అభ్యర్థులు కేవలం తరగతులకు హాజరుకావడమే కాకుండా,ప్రతి గ్రాండ్ టెస్ట్‌ను నిజమైన పోటీ పరీక్షగా భావించి తమ సామర్థ్యాన్ని అంచనా వేసుకోవాలని సూచించారు.ప్రతి పరీక్ష అనంతరం అభ్యర్థులు చేసిన తప్పులను గుర్తించి, వాటిని సరిదిద్దుకునేలా ప్రత్యేక మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు తెలిపారు.గ్రాండ్ టెస్టుల అనంతరం సబ్జెక్టు నిపుణులతో ప్రత్యేక విశ్లేషణ తరగతులను ఏర్పాటు చేసినట్లు డీసీపీ తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణ కేవలం కానిస్టేబుల్,ఎస్ఐ ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాదని డీసీపీ స్పష్టం చేశారు.ఈ శిక్షణ ద్వారా అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వ ఎస్ఎస్సీ ఉద్యోగాలు, బ్యాంకింగ్ ఉద్యోగాలు, ఎన్‌డీఏ, యూపీఎస్సీ, టీజీపీఎస్సీ తదితర వివిధ పోటీ పరీక్షలకు కూడా ఉపయోగపడే ప్రాథమిక పరిజ్ఞానం, పరీక్షా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.ప్రతి పరీక్షకు సంబంధించిన సిలబస్,పరీక్ష విధానం, సమయపాలన, ప్రశ్నలను విశ్లేషించే సామర్థ్యం,సరైన సమాధానాన్ని గుర్తించే నైపుణ్యం వంటి అంశాలు అనేక పోటీ పరీక్షలకు సాధారణంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యువత తమ భవిష్యత్తు లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకోవాలని డీసీపీ సూచించారు. కానిస్టేబుల్ ఉద్యోగం,ఎస్ఐ ఉద్యోగం,గ్రూప్ ఉద్యోగం,కలెక్టర్, ఐపీఎస్ అధికారి లేదా ఇతర ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగం ఏదైనా తమ లక్ష్యంగా పెట్టుకున్నా,దాన్ని సాధించే వరకు పట్టుదలతో కష్టపడాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి పరీక్షలో విజయం సాధించకపోయినా నిరుత్సాహ పడకుండా, చేసిన తప్పులను విశ్లేషించుకుని మరింత కష్టపడి తదుపరి అవకాశానికి సిద్ధం కావాలని సూచించారు. క్రమశిక్షణ,నిరంతర సాధన, సమయపాలన, సరైన మార్గదర్శకత్వం ఉంటే పోటీ పరీక్షల్లో విజయం సాధించడం సాధ్యమేనని తెలిపారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న నోడల్ అధికారి, బెల్లంపల్లి ఆర్ఐ సంపత్, ఆయన సిబ్బందిని డీసీపీ ఎ. భాస్కర్ ప్రత్యేకంగా అభినందించారు. అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ, భోజనం,వసతి పరీక్షా సౌకర్యాలను సమర్థవంతంగా అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు వారిని ప్రశంసించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తూ, ఎక్కువ మంది యువత పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందిస్తామని డీసీపీ తెలిపారు.



కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన బోథ్ బీఆర్ఎస్ శ్రేణులు

నెరడిగొండ నవంబర్1(జనంసాక్షి) : రైతులను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ఆదిలాబాద్ రైతు గర్జన సభకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఆదివారం రోజున నేరడిగొండ మండల సమీపంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘన స్వాగతం పలికారు.బోథ్ నియోజకవర్గ పరిధిలోని గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భారీ కాన్వాయ్ లతో రైతు గర్జన సభకు బయలుదేరారు.

ఆదివాసీ హక్కుల పరిరక్షణకు కుంరం సూరు సేవలు చిరస్మరణీయం

- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



ఆసిఫాబాద్, నవంబర్ 1 (జనం సాక్షి) : ఆదివాసీ కొలాం వీరరత్నం, అమరజీవి కుంరం సూరు 29వ వర్ధంతి సభలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. గురువారం ఆసిఫాబాద్ మండలంలోని అంకుసాపూర్ ఆదివాసీ రవిచంద్ర నగర్‌లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని కుంరం సూరు సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన కొలాం వీరరత్నం కుంరం సూరు సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆదివాసీ సమాజం అభ్యున్నతికి, హక్కుల పరిరక్షణకు కుంరం సూరు చేసిన కృషి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్‌లో పాల్గొన్న స్థానిక సర్పంచ్ టెకం గంగారాం,కోలం సూర్, మనుమడు పాండు ,కొలం సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం తిరుపతి,ఆత్రం భీమ్ పి వి టి జి రాష్ట్ర అధ్యక్షులు, పెందోర్ సుధాకర్ రాజ్ గోండ్ సేవా సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్ జి ఏస్ ఏస్ నాయకులు మాడవి శ్రీనివాస్, పచ్చకి కేశవరావు, ఆసిఫాబాద్ రూరల్ మండలం అధ్యక్షులు రాపర్తి మురళి. మాజీ ఎంపీటీసీ సిడం తిరుపతి.పి వి టి జి సంఘం జిల్లా అధ్యక్షులు మాడవి మాన్కు కొలం సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు ఆత్రం భీమ్ తదితరులు పాల్గొన్నారు.



రెండో విడత ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం

- లబ్ధిదారుల్లో నూతన ఆశలు

గోవిందరావుపేట, నవంబర్ 1 (జనంసాక్షి) : మండలంలోని చల్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్, మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్, జిల్లా కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, చాపల నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు చాపల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేసే బృహత్తర కార్యక్రమమని నాయకులు పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకొని లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసే రోజులు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంతో గ్రామంలో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది.

హిందూ ఉత్సవ సమితి ఎన్నికలు అందరినీ కలుపుకొని పారదర్శకంగా నిర్వహించాలి

- ఐదో తేదీన ఆస్తులు, ఆభరణాల వివరాలు వెల్లడిస్తాం
- ఐక్యతను దెబ్బతీస్తున్నారు అని ఆరోపించడం సమంజసం కాదు
- హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లాడి వెంకటేశ్వర్లు



ఖానాపూర్ రూరల్ 1 నవంబర్ (జనం సాక్షి): హిందూ ఉత్సవ సమితి నూతన కమిటీ ఎన్నికలను అందరి సమక్షంలో, సభ్యుల అభిప్రాయాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లాడి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కోరారు. బుధవారం నిర్వహించిన సమావేశానికి కార్యవర్గ సభ్యులందరికీ ముందస్తు సమాచారం ఇవ్వకుండా కొంతమందిని మాత్రమే ఆహ్వానించారని ఆరోపించారు. అధ్యక్షుడి పదవీకాలానికి సంబంధించిన రెండేళ్ల లెక్కలను కూడా లిఖితపూర్వకంగా కాకుండా మౌఖికంగా మాత్రమే వివరించారని పేర్కొన్నారు.గత అధ్యక్షుడు తన పదవీకాలం ముగిసినప్పటికీ, మరోసారి దసరా ఉత్సవాలు నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని కోరడంతో అందరూ కలిసి అంగీకరించామని తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నికల అంశమే చర్చకు రాలేదని, అందరికీ ముందస్తు సమాచారం ఇచ్చి సమావేశం నిర్వహించి కొత్త కమిటీని ఎన్నుకోవాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. అయితే సమావేశం ముగిసిన అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త ఏకపక్షంగా పాత అధ్యక్షుడే మళ్లీ కొనసాగుతారని ప్రకటించడం సమంజసం కాదన్నారు.బుధ, శుక్రవారాల్లో జరిగిన సమావేశాలకు హాజరుకాకుండా, విషయాలు పూర్తిగా తెలుసుకోకుండా శనివారం ఇంటి వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఐక్యతను దెబ్బతీస్తున్నారు అని ఆరోపించడం సమంజసం కాదు అని అన్నారు. తాను సూచించిన వ్యక్తే అధ్యక్షుడిగా కొనసాగాలని, వ్యతిరేకిస్తే సహించేది లేదని సోషల్ మీడియాలో హెచ్చరికలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వేర్వేరు సమావేశాల్లో వేర్వేరు వైఖరులు ప్రదర్శించడం సరికాదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పట్టణంలోని అందరినీ కలుపుకొని అభివృద్ధికి సహకరించాలని, ఏకపక్ష నిర్ణయాలకు మద్దతు పలకడం తగదని హితవు పలికారు. శుక్రవారం సమావేశానికి వచ్చి వివరణ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ, దానికి బదులుగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో మాజీ ప్రధాన కార్యదర్శి శెట్టి శ్యామ్, కమిటీ సభ్యులు జోగు రాజేశ్వర్, తుమ్మనపెల్లి లక్ష్మణ్, తోట హనుమంతు, సింగు లక్ష్మీనారాయణ, గట్ల రాజేశ్వర్, బి. రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, కౌన్సిలర్ పొలంపెల్లి రమేష్, నాయకులు మేష సతీష్, నాయిని సంతోష్, సింగు ప్రవీణ్, లోకేష్, కస్తూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మైలారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



నెన్నెల, నవంబర్ 1 (జనం సాక్షి) : గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఆదివారం మైలారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ జి. సుమలత ప్రేమ్ సాగర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొమ్ము హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము రాజేష్, మంచర్ల వెంకటేష్, కొమ్ము శ్రీనివాస్, వార్డు సభ్యులు బార్ల ప్రేమ్ కుమార్, తోకల లావణ్య, దండి సంధాన వేణి, లక్ష్మి, రాములు, వేల్పుల శేఖర్, డి. ప్రకాష్ రావు, బి. సత్యనారాయణ గౌడ్, రేషన్ డీలర్లు బి. సంతోష్, ఆర్. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.